ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 15 జూన్, 2026 | పేజీలు : 06

## నిరుపేదల ఇంటి స్థలాల కోసం సిపిఐ భూపోరాటాలు





# విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం

**ప్రజాపక్షం/సిద్దిపేట:** విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అదిరోహించాలని, విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం సాయత్రం శాలివాహన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఎస్‌సి ప్రతిభా పురస్కార పంపిణి సన్మా న కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు గ్రంథాలయాల్లో లభించే విజ్ఞానాన్ని కూడ అందిపుచ్చుకోవాలని సూచించారు. గ్రంథాలయాలను విజ్ఞాన నిలయాలని వాటిని సద్వినియోగం చేసుకుంటే జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించటం సులభమవుతుందన్నారు. విద్యార్థులను ప్రో త్సహించాలనే లక్ష్యంతో శాలివాహన ఉద్యోగుల సంక్షేమసంఘం చేపడుతున్న కార్యక్రమాలను అభినందనీయమన్నారు. ప్రముఖ కవి అన్నవరం దేవేందర్ మాట్లాడుతూ విద్య కేవలం ఉద్యోగ సాధనకే కాకుండ సమాజా నిర్మాణానికి దోహపడాలని సూచించారు. విద్యార్థులు ఉన్న లక్ష్యాలను నిర్దేశించుకొని పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి లక్ష సాధన కోసం నిరంతరం కృషిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ అంతగిరి, రాజలిం గం, తిరుపతి, నాగరాజు, కనకయ్య, తరిగొప్పుల శ్రీనివాస్, చంద్రహాస్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యుత్ షాక్‌తో
# ఏడు పాడి గేదెలు మృతి



### సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర
### రైతులకు నష్టపరిహారం అందిస్తాం

**ప్రజాపక్షం/భూపాలపల్లి:** భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్లపల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన ఆరుగురి రైతుల ఏడు పాడి గేదెలు విద్యుత్ షాక్ తో మృతి చెందినవి.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వలన పాడి గేదెలు మృతి చెందినవని విద్యుత్ స్తంభాలా లైన్లు భూమికి దగ్గరలో ఉండటం వలన ఈ సంఘటన జరిగిందని విద్యుత్ స్తంభాల మధ్య మిడిల్ పోల్స్ వేయాలని విద్యుత్ అధికారులకు ఆదేశించారు. జరిగినటువంటి సంఘటన చాలా బాధాకరమని ఇది పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు సూచించారు. జరిగిన సంఘటనని నార్తర్న పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సిఎండికి తెలియజేశానని ఎమ్మెల్యే తెలిపారు.నష్టపోయిన రైతులకు ప్రభుత్వం (విద్యుత్ సంస్థ) నుండి నష్టపరిహారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# గ్రామ రైతుల సమస్యలపై కీలక తీర్మానం



ప్రజాపక్షం/ఎల్కతుర్తి : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం, సూరారం గ్రామంలో ఆదివారం నిర్వహించిన రైతుల సమావేశంలో వ్యవసాయ రంగానికి సంబంధించిన పలు సమస్యలపై చర్చించి రైతుల తరపున ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించారు.సమావేశంలో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం, సాగునీటి సమస్యలను పరిష్కరించడం, నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సకాలంలో అందుబాటులో ఉంచడం, వ్యవసాయానికి అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, రైతుల సంక్షేమానికి తక్షణ చర్యలు చేపట్టడం వంటి అంశాలపై ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ మాట్లాడుతూ రైతుల సమస్యలను ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. రైతులు ఆమోదించిన తీర్మానాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రైతు బలపడితేనే గ్రామం బలపడుతుంది, గ్రామం బలపడితేనే దేశం అభివృద్ధి చెందుతుందని, రైతుల హక్కుల పరిరక్షణ సంక్షేమం కోసం మా పోరాటం నిరంతరం కొనసాగుతుంది అని హింగే భాస్కర్ పేర్కొన్నారు.

# తండాల్లో కార్డన్ సెర్చ్...

### భారీగా బెల్లం పానకం, గుడుంబా స్వాధీనం..



## ఉపేందర్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండలం లోని కుందారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ సమన్వయ సభ్యులు గోపాల్ దాస్ ఉపేందర్, గత కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా, ఆదివారం, స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, ఉపేందర్ నివాసం లో ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్, చౌదరపల్లి శేఖర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సేవెల్లి సంపత్, కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, బైరి యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఝాన్సిరెడ్డి పరామర్శ

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన గంట రవీందర్, భాస్కర్ ల తండ్రి రిటైర్డ్ ఉపాధ్యాయుడు సోమ నర్సయ్య ఇటీవల మృతిచెందడంతో ఆదివారం టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సిరెడ్డి మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధిత కుటుంబానికి తాము అండగా ఉంటామన్నారు. ఆమె వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమార స్వామి, సర్పంచ్‌లు శ్రీనివాస్, శ్రీనివాస్, విమల, నాయకులు కుమార్, శ్రీనివాస్, వేణు, భాస్కర్, ఆదినారాయణ, యాకయ్య, కృష్ణమూర్తి, యాకయ్య, రవి, విజయ్‌కుమార్, పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ అండగా ఉంటుంది

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మృతుడు మామిడి సారయ్య కుటుంబానికి బిఆర్ ఎస్ పార్టీ ఎల్లా వేళలా అండగా ఉండి ఆదుకుంటుందని ఆ పార్టీ సీనియర్ నాయకులు మెరిట్ స్కూల్ కరస్పాండెంట్ పోరిక కిరణ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మామిడి సారయ్య దశదినకర్మ సందర్భంగా కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అక్కినపల్లి రమేష్ ఆధ్వర్యంలో పోరిక కిరణ్ 5000రూపాయలు ఆర్థిక సహాయంగా అందించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ సారయ్య నిరుపేద కుటుంబాన్ని కుటుంబాన్ని చూసిన పార్టీ నాయకులు వెంటనే వివరాలు సేకరించి స్పందించడం జరిగింది అన్నారు సారయ్య కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కలిగించి ఆర్థిక సహాయం అందించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాంపాటి కృష్ణ కీర్తి రవి బాబర్ వెంకన్న వార్డు మెంబర్లు జీవిత గార్లు పార్టీ కార్య కర్తలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/నడికూడ :** హనుమకొండ జిల్లా నడికూడ మండల పరిధిలోని కంఠాత్మకూర్ గ్రామం లో మేఘన మల్టిస్పేషాలిటి హాస్పిటల్ ఆధ్వర్యం లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయగా గ్రామ సర్పంచ్ కొంగంటి తిరుపతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మేఘన ముడిదే ఆధ్వర్యంలో ఉచితంగా ఓపి, షుగర్, ఈసిజి లు చేసి గ్రామ ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ, పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని, గ్రామ ప్రజలకు ఆరోగ్య సలహా సూచనలను సూచించారు. ఈ కార్యక్రమంలో గుడి కందుల శివ, రాంచందర్ రెడ్డి, పొన్నం తిరుపతి, కుమ్మరి సురేష్, కంఠాత్మకూర్ రమేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి దేవస్థానం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన నూతన కమిటీని 20 వంశస్తుల యాదవ కుల స్తుల సమక్షంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. దేవస్థానం చైర్మన్‌గా జక్కుల మల్లికార్జున్, వైస్ ప్రెసిడెంట్లుగా దొండ ఐలయ్య, గిరబోయిన కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా ముడికే భిక్షపతి, క్యాషియర్‌గా జక్కుల రాజమౌళి ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా పల్లవేన రమేష్, గండు రమేష్, ముడికె రమేష్, గిరబోయిన రాజు, చేపూరి రమేష్, రాదారపు రాజు, తనుగుల పెద్ద వెంకట రాజ్యం, కొత్తపెల్లి సమ్మయ్య, బండారి జీవన్, మామిడి కుమారస్వామి, కూకట్ల ఓదెలు, బర్ల రవీందర్, ఉడుత కొమురయ్య, సకినాల రమేష్, ముష్కే పూర్ణచందర్, భైరవేన ఐలయ్య, పిట్టల సాయి పవన్‌ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా 20 వంశస్తుల యాదవ కుల పెద్దలు మాట్లాడుతూ, శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం గ్రామ ప్రజల ఆధ్యాత్మిక కేంద్రంగా కొనసాగుతోందని, ఆలయ అభివృద్ధి కోసం నూతన కమిటీ అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్వహణలో పారదర్శకత పాటిస్తూ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, వార్షిక ఉత్సవాలు మరియు ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించేందుకు కృషి చేయాలని సూచించారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఆలయ అభివృద్ధి, భక్తుల సేవ మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాల విస్తరణకు సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవ కుల పెద్దలు, గ్రామ ప్రముఖులు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజలను స్వచ్ఛంద రక్తదానానికి ప్రోత్సాహించాలి




**ప్రజాపక్షం/హనుమకొండ:** రక్తదానం ప్రాముఖ్యతను, ఆవశ్యకతను వివరించడం ద్వారా ప్రజలు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు వచ్చేలా మనందరం కలిసికట్టుగా కృషి చేయాలని హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఎస్ డి .రాంకుమార్ సూచించారు. ఆదివారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి హనుమకొండ నుంచి నిర్వహించిన ర్యాలీని ఆయన సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి తో కలిసి ప్రారంభించారు. ర్యాలీ అనంతరం బ్లడ్ బ్యాంక్ ఎదురుగా వైద్య ఆరోగ్యసిబ్బంది, శిక్షణలో ఉన్న విద్యార్థులతో కలిసి రక్తదాతల దినోత్సవం సందర్భంగా తాము రక్త దానం చేయడమే కాకుండా తమ స్నేహితులు బంధువులు మరియు క్షేత్రస్థాయిలో ప్రజలలో రక్తదాన ఆవశ్యకతను గురించి అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం మానవత్వం యొక్క ఒక చుక్క రక్తదానం చేయండి ప్రాణాలను కాపాడండి అనే నినాదంతో ప్రజల లోకెళ్ళి రక్తదాన ఆవశ్యకతను వివరిస్తూ వారికి ఏమైనా అపోహలు, అనుమానాలు ఉంటే వాటిని నివృత్తిచేయాలన్నారు. ముఖ్యంగా యువతను రక్తదానం పట్ల చైతన్యపరచాలని, రక్తదానానికి ముందుకొచ్చిన వారికి అవసరమైన అన్ని పరీక్షలు చేసిన తర్వాతనే వారినుండి రక్తం సేకరించడం జరుగుతుందని తెలియజేయాలనారు. మన దేశ జనాభాలో ఒక శాతం మంది రక్తదానం తరచుగా చేస్తే కొరత ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ టి మదన్మోహన్‌రావు, మాతా శిశు సంక్షేమం ప్రోగ్రాం అధికారి డాక్టర్ రుబీనా ఆఫ్ రోజ్, బ్లడ్ బ్యాంక్ వైద్యాధికారి డాక్టర్ నిఖిల, డాక్టర్ అనిల్, డాక్టర్ గీత డెమో వి అశోక్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి ఎస్ శ్రీనివాస్, డిపిఓ రుక్మొద్దీన్ , డిపిఎమ్ఓ దేవి సింగ్ రవీందర్, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్లు జ్యోతి ,శ్రీనివాసరావు జివిఎంహెచ్, పోచమ్మ కుంట ఆరోగ్య కేంద్రాల సిబ్బంది ,వివిధ స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్‌టివి ప్రతినిధిపై దాడి ఖండించిన టీయూడబ్ల్యూ ఐ జేయూ

**ప్రజాపక్షం/జనగామ :** విధి నిర్వహణలో ఉన్న ఆర్టీవి ప్రతినిధి గొల్లపెల్లి వెంకటరత్నంపై జరిగిన దాడిని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూ ఐ జేయూ) జిల్లా శాఖ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు ఇర్రి మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. యశ్వంతాపూర్ సమీపంలో ఇటీవల జరిగిన లారీ ప్రమాదం నేపథ్యంలో అక్కడి పరిస్థితులపై గ్రౌండ్ రిపోర్ట్ నిర్వహిస్తున్న సమయంలో లారీ యజమాని వెంకటరత్నంపై దురుసుగా ప్రవర్తిస్తూ దాడికి పాల్పడినట్లు తెలిపారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే క్రమంలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. అలాగే ఘటనపై ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన జర్నలిస్టుకు సంబంధిత పోలీస్ స్టేషన్లు పరిధి సమస్యలను చూపుతూ స్పందించడం ఆందోళనకరమన్నారు.
ప్రమాద ఘటనపై సరైన చర్యలు తీసుకున్నారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తిపై వెంటనే కేసు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూ ఐ జేయూ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. జర్నలిస్టుల భద్రతకు తగిన చర్యలు చేపట్టాలని కోరింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పార్నంది వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి సురిగల బిక్షపతి,

## మాతా శిశు సంక్షేమంపై ప్రత్యేక దృష్టి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** మాతా శిశు సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఎస్ డి రామ్ కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన జిఎంహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి తో కలిసి ఆసుపత్రిలోని ఓపి విభాగం, వార్డులు , లేబర్ రూమ్, శిశు విభాగం లను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ అందిస్తున్నటువంటి సేవల గురించి సూపరింటెండెంట్ వివరించారు. ప్రసవం కోసం వచ్చిన, ప్రసవించిన మహిళలతో మాట్లాడి వారికి పిహెచ్ సీ స్థాయిలో ఆశాలు ఏఎన్ఎంలు, వైద్యాధికారుల ద్వారా ఎలాంటి సేవలు అందించారు,102 వాహన సౌకర్యాలను వినియోగించుకుంటున్నారా వచ్చేటప్పుడు ఆశా కానీ ఏయన్ యం కానీ తోడుగా వచ్చారా అని అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా మాతా శిశు సంరక్షణ కార్డులో అన్ని వివరాలు సరిగా నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా హైరిస్క్ ప్రెగ్నెన్సీ ల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రోగ్రామ్ అధికారికి సూచించారు.

## విద్యార్థులను పోటీ పరీక్షలకు సిద్ధం చేసేందుకు ఫౌండేషన్ కోర్సులు ప్రారంభం: కలెక్టర్

**ప్రజాపక్షం/జనగామ:** విద్యార్థుల భవిష్యత్ విజయాలకు ఫౌండేషన్ కోర్సులు బాటలు వేస్తాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో కలెక్టర్, డీఈవో సందీప్ కుమార్ ఫౌండేషన్ కోర్సులపై ఆయా పాఠశాలల ప్రిన్సిపల్‌లు, ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన పోటీ పరీక్షల శిక్షణను అందించి భవిష్యత్తులో జాతీయ స్థాయి ఉన్నత విద్యా సంస్థలలో ప్రవేశాలు పొందేలా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఫౌండేషన్ కోర్సులు ప్రారంభించినట్లు తెలిపారు.
అన్ అకాడమీ నిపుణుల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ తరగతులలో విద్యార్థులు తమ సందేహాలను నేరుగా నివృత్తి చేసుకునే అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారులు శ్రీనివాస్, గౌసియా బేగం, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండలోని రెడ్ క్రాస్ భవన్‌లో యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరానికి యువత, స్వచ్ఛంద రక్తదాతలు పెద్ద సంఖ్యలో హాజరై రక్తదానం చేసి సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి రెడ్ క్రాస్ పాలక మండలి సభ్యులు పొట్లపల్లి శ్రీనివాసరావు, పుల్లూరు వేణుగోపాల్, ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్, ప్రముఖ మెజీషియన్ కళ్యాణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు రక్తదాతలను అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, రక్తదానం ప్రాణదానంతో సమానమని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అనేకమంది ప్రాణాలను కాపాడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తదాన ఉద్యమానికి వారి సహకారం ఆదర్శప్రాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ సభ్యులు, రెడ్ క్రాస్ సిబ్బంది, స్వచ్ఛంద కార్యకర్తలు, పలువురు సామాజికవేత్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఆత్మీయ పరామర్శ

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ ధర్మారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గోదాసి సూరయ్య సతీమణి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గోదాసి చిన్న, గోదాసి వీరేశంల మాతృమూర్తి గోదాసి కుమార శనివారం మరణించడం జరిగింది. ఆ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు గారు ధర్మారంలోని వారి స్వగృహానికి చేరుకుని కోమలమ్మ గారి పార్థివ దేహాన్ని సందర్శించారు. ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబ సభ్యులు అధైర్య పడవద్దని అండగా ఉంటామని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు మనోధైర్యాన్ని కల్పించారు.

## రక్తదానం గొప్పది

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** దానముల కెల్లా రక్తదానం గొప్పదని సర్పంచ్ ఎడ్ల లావణ్య రాజు అన్నారు. ప్రపంచ స్వచ్ఛంద దాతల దినోత్సవం సందర్భంగా, ఆదివారం మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ పాలకమండలి, గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శివరాంని ఏర్పాటు చేశారు. గ్రామంలోని ప్రజలు యువకులు, స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో పాల్గొని, (25) యూనిట్ల రక్తాన్ని, ప్రభుత్వ బ్లడ్ బ్యాంకు జనగామ మెడికల్ ఆఫీసర్ దివ్య కి అందజేశారు.
అనంతరం సర్పంచ్ ఎట్ల లావణ్య రాజు మాట్లాడుతూ, గ్రామంలోని ప్రజలు, యువత, ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు రావాలని గ్రామ అభివృద్ధి కోసం మనం తోడ్పడాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గట్ల గల్ల పెద్ద రాజయ్య, బోయిని రమేష్ రామచందర్, నీలం మోహన్, బోయిని సురేష్, చెన్నూరి మల్లేశం ఒద్ది ఆంజనేయులు, రా గల్ల ఉపేందర్ ఆకుల రవి, బెజ్జం అశోక్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, జనగామ బ్లడ్ బ్యాంక్ బృందం తదితరులు పాల్గొన్నారు.

# పాలకుల విధానాలకు వ్యతిరేకంగా రైతాంగం పోరాడాలి

ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు

జక్కుల తిరుపతి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో పాలకవర్గ ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం నిరంతరం పాటు పనిచేస్తున్నామని గొప్పలు చెప్తున్నారు తప్ప ఆచరణలో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా దివాలా తీస్తూ బహుళ జాతి కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలకు తాకట్టు పెడుతున్నారని, ఈ దోపిడీ విధానాల మూలంగా నేడు రైతాంగం ఆత్మహత్యల పాలు కావాల్సి వస్తుందని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు జక్కుల తిరుపతి అన్నారు. స్థానిక న్యూడెమొక్రసీ పార్టీ కార్యాలయంలో ఈనెల 18న జరిగే అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా 14వ మహాసభ ను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రం ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లెబర్ చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగం కనివిని ఎరుగని రీతిలో ఢిల్లీని కేంద్రంగా చేసుకొని కరోనా కాలాన్ని కూడా లెక్కచేయకుండా రైతులు రైతు కుటుంబాలు ఐక్యంగా వంతుల వారీగా పోరాటాలు నిర్వహించిన అవి రైతులకు యమ శాపాలుగా మారినటువంటి నల్ల చట్టాలని వెనక్కి తీసుకునే విధంగా ఉద్యమించడం జరిగిందని, ఆ ఉద్యమానికి తలవంచినటువంటి మోడీ ప్రభుత్వం తిరిగి ఆ నాలుగు నల్ల చట్టాలని రూపం మార్చి రైతాంగ ం మెడల మీద కత్తి పెట్టిన సందర్భంగానావారు చట్టాలని అమలు చేయడానికి పూనుకుంటుందని వ్యవసాయ రం గంలో రైతులు వారి భూమిలో వారే మరొక బానిన కూలీలుగా మార్చే ప్రమాదం వస్తుందని, అందులో భాగంగానే వ్యవసాయ రంగం పట్ల తీవ్రమైన నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నారని దుయ్యబట్టారు. ఈ సంవత్సరం ఎరువుల ధరలను సగానికి సగం పెంచి రైతుల నడ్డి విరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఎరువులు విత్తనాలను పురుగుమందులను రైతాంగానికి సబ్సిడీ రూపంలో అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వస్తుందని అన్నారు. రైతాంగం ఆర్థికంగా అభివృద్ధి కావాలంటే స్వామినాథన్ కమిషన్ సిఫారసులను పాలకులు యధావిధిగా అమలు చేయాల్సిన అవసరం ఉందని, అప్పుడు మాత్రమే రైతాంగం పండించిన పంటకు గిట్టుబాటు ధర రావడం గాని, పెట్టిన పెట్టుబడులకు సరైన లాభం వస్తుందన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలుపరచకుండా నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, ఈ నెల18న జరిగే ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభలో అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మామిడాల బిక్షపతి, మండల వెంకన్నలతో పాటు జిల్లా కార్యదర్శి రాచర్ల బాలరాజు, రాష్ట్ర నాయకులు గట్టి కృష్ణ బొమ్మిడి సాంబయ్య తదితరులు పాల్గొని మాట్లాడతారని రైతు కూలీలు ఈ మాసభను జయప్రదం చేయాలన్నారు. ఈ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు భోగి సారంగపాణి, జిల్లా నాయకులు భీమగాని మల్లయ్య, సాంబయ్య, వీరస్వామి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కరెంట్ కోసం చెట్లు నరుకుతారా?

హరితహారం నాటిన చేతులే..

హరితాన్ని నరికి వేయాలా?

**ప్రజాపక్షం/నెక్కొండ :** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయానికి వెళ్లే మార్గంలో కనిపిస్తునన ఈ దృశ్యం ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం ఎంత లోపించిందో స్పష్టంగా చెబుతోంది. ఒకవైపు విద్యుత్ అవసరం, మరోవైపు పర్యావరణ పరిరక్షణ, రెండూ ప్రజల జీవనానికి రెండు కళ్లలాంటి అంశాలే. కానీ ఇక్కడ పరిస్థితి చూస్తే ఒక కన్ను కాపాడేందుకు మరో కన్నే తీసేయాలా అన్న ప్రశ్న తలెత్తుతోంది. ఫోటోలో కనిపిస్తున్నట్లుగా విద్యుత్ స్తంభాలు, తీగల కింద పెరిగిన చెట్లు ఇప్పుడు విద్యుత్ సరఫరాకు అడ్డంకిగా మారాయి. విద్యుత్ శాఖ అధికారులు కొత్త కనెక్షన్ ఇవ్వాల్సిన అవసరం ఉండడంతో చెట్లను తొలగించే పరిస్థితి ఏర్పడింది, కానీ అసలు ప్రశ్న ఏమిటంటే..ఈ చెట్లు నాటినప్పుడు అవి భవిష్యత్తులో విద్యుత్ లైన్లకు అడ్డుగా మారతాయని ఎవ్వరూ ఆలోచించలేదా? వర్షాకాలం వస్తే హరిత హారం పేరుతో లక్షల మొక్కలు నాటడం, ఫోటోలు దిగడం, లక్ష్యాలు పూర్తయ్యాయని నివేదికలు పంపడం సులభమే. కానీ ఆ మొక్క ఎక్కడ నాటబడుతోంది? ఐదేళ్ల తర్వాత ఎంత ఎత్తుకు పెరుగుతుంది? పక్కనే ఉన్న విద్యుత్ లైన్లు, రహదారులు, భవనాలకు ఇబ్బంది కలుగుతుందా? అనే ప్రశ్నలు మాత్రం అధికార యంత్రాంగం మర్చిపోతున్నట్లు కనిపిస్తోంది. పాత సామెతలో చెప్పినట్లు దున్నపోతు పోయిందని దూడను దొడ్డిలో కట్టేయండి అన్న తీరుగా సమస్య వచ్చిన తర్వాత స్పందించడం తప్పా ముందస్తు ప్రణాళిక కనిపించడం లేదు. చెట్లు నాటిన శాఖ తన పని అయిపోయిందని భావించింది. విద్యుత్ శాఖ ఇప్పుడు తన అవసరాల కోసం చెట్లను తొలగించాల్సి వస్తోంది. చివరికి నష్టపోయేది ప్రభుత్వ ధనం, పర్యావరణం, ప్రజల ప్రయోజనాలే. ఒక శాఖ చెట్లు నాటితే, మరో శాఖ వాటిని నరుకుతుంటే అభివృద్ధి గణాంకాల్లో మాత్రమే కనిపిస్తుంది కానీ నేల మీద కనిపించదు. హరితహారం అంటే మొక్కలు నాటడమే కాదు. వాటి భవిష్యత్తును కూడా ప్రణాళికలో పెట్టడం, లేకపోతే కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు చేసి నాటిన మొక్కలను మరో శాఖ ఖర్చు పెట్టి తొలగించే విచిత్ర పరిస్థితులు కొనసాగుతూనే ఉంటాయి. జిల్లా రాష్ట్ర స్థాయి అధికారులు ఈ ఘటనను ఓ చిన్న సంఘటనగా కాకుండా పరిపాలన ఉంటే ఈ రెండింటిలో ఒక దాన్ని బలి ఇవ్వాల్సిన పరిస్థితి అసలు వచ్చేదే కాదు. మొక్క నాటేటప్పుడు చప్పట్లు కొట్టిన వ్యవస్థ ఆ మొక్కలను నరుకుతున్నప్పుడు కనీసం ఒక్కసారి ఆలోచిస్తే బాగుండేమో..



# అత్యాచారం చేసిన నిందితుడికి ఉరిశిక్ష విధించాలి

ప్రభుత్వం బిసి రక్షణ చట్టం చేయాలి

**ప్రజాపక్షం/వరంగల్ :** ఇటీవల ఖమ్మం నగరంలో 12 ఏండ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడి హత్యా యత్నం చేసిన కామాంధుడు ఎండి గౌస్ కు ఉరిశిక్ష విధించాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిసి రజక కుటుంబానికి చెందిన మైనర్ బాలిక వేసవి సెలవులలో అమ్మమ్మ ఇంటి వద్ద ఉండగా ,అదే భవనములో ఉంటున్న గౌస్ లైంగిక వేధింపులకు పాల్పడి బాలికను భవనం మీద నుండి కిందికి పడేయడంతో తీవ్ర గాయాలయి అపస్మారక స్థితిలో ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. దేశంలో, రాష్ట్రంలో ప్రతిరోజు ఏదో ఒకచోట ఇలాంటి దారుణాలు బిసి బాలికలపై, మహిళలపై అంతులేకుండా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు . నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రజక కుటుంబానికి చెందిన మహిళ రెండు నెలల పసిపాపతో దైవదర్శనానికి వెళ్లగా అగ్రవర్ణాలకు చెందిన వారు కుల వివక్షతతో నెట్టివేయగా పసిపాప కిందపడి అక్కడే ప్రాణాలు వదిలిన సంగతి విధితమేన్నారు. పాలకులు దుండగులను కఠినంగా శిక్షించకపోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు పునరావృత్తము పుతున్నాయన్నారు. ఇలాంటి దాడులను అరికట్టడానికి ఎస్సి, ఎస్టి అట్రాసిటీ చట్టం తరహాలోనే బిసిలకు ప్రత్యే రక్షణ చట్టం తేవాలని బిసి హక్కుల సాధన సమితి, ఇతర బిసి సంఘాలు ఉద్యమాలు చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే బిసి రక్షణ చట్టం తేవాలన్నారు. ఖమ్మంలో బాలికపై దుర్మార్గానికి పాల్పడిన నరరూప రాక్షసుడైన కామాంధుడికి అత్యంత కఠినంగా ఉరిశిక్ష విధించాలన్నారు. బాధిత బాలికకు పూర్తిస్థాయిలో వైద్య సహాయం అందించాలని, కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియో చెల్లించి అన్ని విధాల ఆదుకోవాలని వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**ప్రజాపక్షం/రాయపర్తి :** మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు భూక్యా యాకూబ్ నాయక్ అనారోగ్యంతో మరణించగా ఆయన పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు భూక్య సమ్మయ్య నాయక్ పూలమాల వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సారయ్య, మాజీ ఎంపిటిసి గోవింద్ నాయక్, సంతోష్ నాయక్, భూక్య వీరన్న, భూక్య జుమ్మిలాల్, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మరొకరికి ప్రాణ దానం

**ప్రజాపక్షం/నర్సంపేట :** రక్తదానం మరొకరికి ప్రాణ దానం మని డాక్టర్ ప్రియాంక అన్నారు. దాతలు ఇచ్చే రక్తదానం మరొకరి జీవితానికి ప్రాణదానం వంటిదని, 18 నుండి 60 సంవత్సరాల మధ్య ఉన్న ఆరోగ్యవంతులు ఎవరైనా రక్తదానం చేయవచ్చని జిల్లా ఏరియా హాస్పిటల్ ఇంచార్జి మెడికల్ ఆఫీసర్ ప్రియాంక అన్నారు. జూన్ 14 ప్రపంచ రక్తదాత ల దినోత్సవ సందర్భంగా ఏఎస్ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్ 29 వ సారి నర్సంపేట లోని జిల్లా ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ లో రక్తదానం చేశారు. అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ, వేసవి కాలంలో రక్త నిల్వలు తగ్గుతున్న క్రమంలో యువత రక్తదానం లోముందుండాలన్నారు. మీరు చేసిన రక్తదానం ప్రాణాపాయ స్థితిలో ఉన్నమరొకరికి ప్రాణాదాతలు గానిలుస్తారన్నారు. సంస్థ కార్యదర్శి తంగెళ్ల రవికాంత్, వానరాసీ శ్రీనివాస్ లు రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో వినియోగదారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గిరిగాని సుదర్శన్ గౌడ్, స్వయం కృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్, ఆజాద్ యూత్ క్లబ్ బాధ్యులు అబోతు రాజు, పాక ప్రవీణ్, వెంకటాచారి, బ్లడ్ బ్యాంక్ సూపర్వైజర్ శ్రీనివాస్, టెక్నీషియన్ వీరన్న, శోభా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సొమ్ము రోడ్డు పాలు

**ప్రజాపక్షం/రాయపర్తి :** రాజుల సొమ్ము రాళ్ల పాలు అన్నట్లు ప్రజల సొమ్ము కాంట్రాక్టర్ పాలు అన్న చందంగా తయారయ్యింది మండలంలో పరిస్థితి. మండలంలోని సూర్య తండాకు పెరికేడ్ గ్రామ పరిధిలోని గుంటూరుపల్లి నుండి సిసి రోడ్డు ఉన్నప్పటికి మరల అదే తండాకు అవసరం లేకున్నా గుంటూరుపల్లి పంట పొలాల మధ్య ఐటిడిఎ నుండి రూ.40లక్షలతో బిటి రోడ్డు నిర్మాణ పనులను చేపట్టడంతో ప్రజాధనం దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. పాలకుర్తి ఎంఎల్ఏ మామిడాల యశస్విని రెడ్డి మండలంలోని గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో పనిచేస్తుంటే ఇదే అదునుగా భావించిన సదరు కాంట్రాక్టర్ అవసరమైన రోడ్డుకు పనులు చేపట్టి ప్రజాధనాన్ని దోచుకోవాలని చూస్తున్నాడనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీనితో సూర్య తండా రోడ్డు ప్రజల కోసమా కాంట్రాక్టర్ కమిషన్ కోసమా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. అక్రమంగా చెరువు మట్టి తరలింపు రోడ్డు పనుల పేరుతో సదరు కాంట్రాక్టర్ ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా పక్కనే ఉన్న చెరువు నుండి మట్టి తరలించి సొమ్ము చేసుకున్నాడు. కొన్ని వందల ట్రిప్పుల మట్టిని తీసి రోడ్డు పనులకు ఉపయోగిస్తూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని కాకుండా అధికారులు చొరవ తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## కాంగ్రెస్ నాయకుడు కూచన రవిని పరామర్శించిన రమేష్

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 19వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు కూచన రవి తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని టిపిసిసి డెలిగేట్ మెంబర్ నల్లొండ రమేష్ ఆదివారం ఆదివారం సందర్శించి కూచన రవిని పరామర్శించారు. ఆయన వెంట వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జన్ను రవి, బత్తుల వినోద్, బిల్లా శ్రీకాంత్, సుందరగిరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు నారాయణ కన్నుమూత

**ప్రజాపక్షం/నెక్కొండ :** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు వేములపల్లి నారాయణ వృద్ధాప్యంతో పాటు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆదివారం హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన మరణవార్త తెలియగానే దీక్షకుంట గ్రామంతో పాటు మండల వ్యాప్తంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. దేశ స్వాతంత్ర్యం సమరస్ఫూర్తిని జీవితాంతం నిలబెట్టిన నారాయణ సేవలను గ్రామస్థులు, ప్రజా ప్రతినిధులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. నారాయణ మృతి పట్ల స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, రాజకీయ నాయకులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి, తహసీల్దార్ వేముల రాజ్ కుమార్, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లావుద్యా తిరుమల చౌహాన్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తాటిపల్లి శివకుమార్, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు గోరంట్ల వెంకటనారాయణ, దేను లక్ష్మణ్ తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు నేటి తరాలకు ఆదర్శమని, వేములపల్లి నారాయణ సేవలను ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వార్డు సభ్యుల శిక్షణ తరగతులు

**ప్రజాపక్షం/రాయపర్తి :** మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల వార్డు సభ్యుల సమర్థతను, పాలనా సామర్థ్యాన్ని పెంపొందించేందుకు నేటి నుండి 5 రోజుల పాటు ప్రత్యేక శిక్షణా తరగతులను( బ్యాచ్..1) నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కూచన ప్రకాష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతుల ద్వారా వార్డు సభ్యులకు స్థానిక సంస్థల విధులు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. మొదటి విడతగా ఆరెగూడెం, బురహాన్‌పల్లి, ఎర్రకుంట తండా, కొండూరు, రాయపర్తి, తేట్టేకుంట తండా, తిరుమలాయపల్లి గ్రామాలకు చెందిన వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు ప్రతి వార్డు సభ్యుడు హాజరు కావాలని కోరారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం సమరశీల పోరాటాలు

## సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు వీరయ్య




**ప్రజాపక్షం/మహబూబాబాద్:** కేంద్రంలోని నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు ప్రజలు సన్నద్ధమవుతున్నారని వాటిని మరింత ముందుకు తీసుకు పోవడం కోసం విశాల మద్దతు అందజేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య వెల్లడించారు. ఆదివారం సిపిఎం జిల్లా కమిటీ సమావేశం గుణగంటి రాజన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వీరయ్య మాట్లాడుతూ ప్రపంచంలో అమెరికన్ సామ్రాజ్యవాదం దూకుడు వలన యుద్ధం ప్రారంభమైందని, యుద్ధం వల్ల ఆయిల్ ధరలు పెరగడంతో పేద, మధ్యతరగతి ప్రజలపై భారాలు పడ్డాయని ధరల పెరుగుదలతో ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ సమయంలో ప్రజలను ఆదుకోవాల్సిన మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల అనుకూల విధానాలను అవలంబిస్తూ ప్రజలపై మరింత దాడి పెంచిందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులపై దాడులు చేస్తూ కార్పొరేట్లకు అనుకూలమైన లేబర్ కోడ్స్ను అమలు చేయడానికి ప్రయత్నం చేస్తుందని, అనేక దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాయడానికి ఈ ప్రభుత్వాలు కుటిలయత్నం చేస్తున్నాయని తెలిపారు.ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టి వెంకన్న, సూర్నపు సోమయ్య, ఆకుల రాజు, అల్వాల వీరయ్య, కుంట ఉపేందర్, కందునూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** దోపిడీ ఉన్నంత కాలం ఎర్రజెండా ప్రజా మధ్య సజీవంగా ఉంటుందని సీపీఎం రాష్ట్ర నాయకులు పిట్టల రవి అన్నారు. బచ్చన్నపేట ఎస్వీ ఫంక్షన్ హాల్లో జరుగుతున్న 'సిపిఎం జిల్లా స్థాయి శిక్షణ తరగతులు రెండో రోజు కొనసాగాయి. భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర అంశంపై ఆయన క్లాసు బోధించారు. అమరవీరుల త్యాగాలను భావితరాలకు అందించేందుకు ఈ శిక్షణలని సుంచు విజేందర్ తెలిపారు. మరో సెషన్లో మూడా శోభన్ నాయక్ మాట్లాడుతూ కేంద్ర బీజేపి ప్రభుత్వం 4 లేబర్ కోడ్, విద్యుత్ సవరణ చట్టాలతో కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు అమలు చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థలను అదానీ, అంబానీలకు అప్పజెప్పుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యాదగిరి, మండల కార్యదర్శి వెంకటేష్, నాయకులు గోపి, అజారుద్దీన్, చందు నాయక్, నారాయణ, బలరాములు, నర్సింలు, రాములు, ఎల్లయ్య, అశోక్, కనకయ్య, సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపైనే ప్రవహిస్తున్న మురుగునీరు



**ప్రజాపక్షం/కుత్బుల్లాపూర్ :** జీడిమెట్ల సర్కిల్ పరిధిలోని పద్మనగర్, బాల్ రెడ్డి నగర్ కాలనీల ప్రజలు తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారు. గత కొంతకాలంగా ఈ ప్రాంతాల్లో డ్రైనేజీ లీకేజీలు నిత్యకృత్యంగా మారాయి. రోడ్ల పై రోత పుట్టించేలా ప్రవహిస్తున్న మురుగునీటితో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శనివారం పద్మనగర్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద టిఆర్ఎస్ నాయకుడు రెడ్డబోయిన లవీర్ యాదవ్ ఆధ్వర్యంలో కాలనీవాసులు తమ నిరసనను వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించడంలో జలమండలి, మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని వారు తీవ్రంగా మండిపడ్డారు.

**వీధులన్నీ మురుగుమయం.. వ్యాధుల భయం**

పద్మనగర్, బాల్ రెడ్డి నగర్లలోని ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్లపై కూడా మురుగునీరు పొంగిపొర్లుతోంది. ఇండ్ల ముందు నుంచే మురుగు కాల్వలు ప్రవహిస్తుండటంతో స్థానికులు ఇండ్ల నుంచి బయటకు రావాలన్నా, కాలినడకన వెళ్లాలన్నా జంకుతున్నారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే చిన్న పిల్లలు, వృద్ధులు ఈ మురుగునీటిలోనే నడవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తీవ్రమైన సమస్యపై స్థానిక కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, ప్రజలు అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం శూన్యంగా మారిందని లవీర్ యాదవ్ విమర్శించారు. వినతులు ఇచ్చినా అధికారులు పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికన డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## జర్నలిస్ట్ కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** నవతెలంగాణ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్ కుమార్ తండ్రి ఎర్రం సమ్మయ్య వడ దెబ్బతో మృతి చెందిన విషయం తెలిసిందే.కాగా ఆదివారం టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపునయ్య పరామర్శించారు. భూపాలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో సమ్మయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట రాష్ట్ర కార్యదర్శి బి.దయాసాగర్, జాతీయ కౌన్సిల్ మెంబర్ కొలుగూరి సంజీవరావు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు టీవీ రాజు, జిల్లా నాయకులు మండల రాంబాబు, ఆకుతోట ప్రవీణ్ కుమార్ మంద జోవర్ధన్ తదితరులు ఉన్నారు.

**సతీష్ కుమార్ నుపరామర్శించిన విద్యార్థి సంఘాల నాయకులు**

నవతెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్ కుమార్ తండ్రి సమ్మయ్య మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని భూపాలపల్లి జిల్లా విద్యార్థి సంఘాల నాయకులు పరామర్శించారు. ఆదివారం భూపాలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో సమ్మయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు సొత్కు ప్రవీణ్ కుమార్, నేరెళ్ల జోసెఫ్, కొల్లోజు దిలీప్,కుమ్మరి రాజ్ కుమార్, బొడ్డు స్మరణ్,రాజుల శివ, భూక్య వెంకటేష్, పొన్నగంటి రాజేష్, తదితరులున్నారు. అదేవిధంగా నర్సింగ్ అధికారుల జిల్లా అధ్యక్షులు జన్నుకుమార్, ఆర్ఎంపీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసయ్య లు సమ్మయ్య చిత్రపటానికి నివాళులర్పించారు.

## కాంగ్రెస్ సమీక్ష



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు తరిగొప్పుల మండలంలో బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో, తరిగొప్పుల గ్రామశాఖ అధ్యక్షులు పండుగ కనకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఓటర్ లిస్టులో డబుల్ ఓట్లు, మరణించిన వారి ఓట్లు, దొంగ ఓట్లు గుర్తించి అధికారులకు పిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కత్తుల కొమురయ్య, జిల్లా కార్యదర్శి గోరంతల వీరన్న, కిసాన్ సెల్ అధ్యక్షుడు కల్వరాజు, మండల ప్రధాన కార్యదర్శి నిత్యానందం, నాయకులు మహేందర్రెడ్డి, నవీన్ కుమార్, ఇంద్రారెడ్డి, ప్రభాకర్, జోసెఫ్, మహేందర్, సదానందం, మహేందర్, వివిధ గ్రామాల బూత్ ఏజెంట్లు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పట్టించుకోవడంలో కాంగ్రెస్ విఫలం

**ప్రజాపక్షం/ములుగు:** రాష్ట్రవ్యాప్తంగా నేటి నుండి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యారంగ సమస్యలపై బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకుడు భూక్య జం పన్న తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఒక వైపు విద్యార్థులు కొత్త ఆశలతో పాఠశాలలకు వెళ్ళేందుకు సిద్దంగా ఉండగా, మరో వైపు ఉపాధ్యాయులు బోధనకు సమాయత్తమయ్యారని తెలిపారు. అయితే విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అత్యంత కీలకమైన విద్యాశాఖకు ఇప్పటికీ పూర్తి స్థాయి మంత్రి లేకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్న సంవత్సరాలు గ డుస్తున్నప్పటికీ విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి ని నియమించకపోవడం విద్యారంగంపై ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యాన్ని స్పష్టం చేస్తోందని జం పన్న అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల ల్లో ఉపాధ్యాయుల ఖాళీలు, మౌళిక వసతుల కొరత, భవనాల మరమ్మత్తులు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి అనేక సమస్యలు పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నాయని పేర్కొన్నారు. ఎ న్నికల సమయంలో విద్యారంగ అభివృద్ధిపై అనేక హామీలు ఇచ్చి విద్యార్థుల తల్లిదండ్రుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్ర భుత్వం ఇప్పుడు పాఠశాలల సమస్యలను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు.

విద్యార్థుల సంక్షేమం, విద్యా ప్రమాణాల పెంపు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న ఈ సమయంలోనైనా ప్రభుత్వం వెంటనే విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రిని నియమిం చి రాష్ట్రంలోని పాఠశాలల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని జంపన్న డిమాండ్ చేశారు.

## రాష్ట్ర స్థాయిలో డఫోడిల్స్ పాఠశాలకు విశిష్ట గుర్తింపు

### గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న చైర్మన్ చింతల నరేందర్



**ప్రజాపక్షం / నర్సంపేట :** విద్యా రంగంలోనే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందంజలో నిలుస్తున్న నర్సంపేట డఫోడిల్స్ పాఠశాలకు రాష్ట్ర స్థాయిలో అరుదైన గౌరవం లభించింది. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ ప్రకటించిన రాష్ట్ర స్థాయి అవార్డుల్లో విశిష్ట సేవల విభాగంలో డఫోడిల్స్ పాఠశాల ఎంపికైంది. ఈ సందర్భంగా హైదరాబాద్లోని రాజ్భవన్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా డఫోడిల్స్ పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. రక్తదానంపై విద్యార్థులు, యువతలో అవగాహన కల్పించడం, స్వచ్ఛంద రక్తదాన శిబిరాలను నిర్వహించడం, సమాజంలో సేవాభావాన్ని పెంపొందించడం వంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినందుకు డఫోడిల్స్ పాఠశాలకు ఈ గుర్తింపు లభించింది. విద్యార్థుల్లో మానవతా విలువలు, సామాజిక బాధ్యత పెంపొందించే దిశగా పాఠశాల చేపడుతున్న కార్యక్రమాలు రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందుకోవడం విశేషంగా నిలిచింది. అవార్డు స్వీకరించిన అనంతరం చైర్మన్ చింతల నరేందర్ మాట్లాడుతూ డఫోడిల్స్ పాఠశాల లక్ష్యం కేవలం విద్యను అందించడం మాత్రమే కాదని, సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులను తీర్చిదిద్దడమని తెలిపారు. విద్యార్థుల్లో సేవా దృక్పథం, మానవతా విలువలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఇటీవల పదో తరగతి ఫలితాల్లో నర్సంపేటలో అగ్రస్థానంలో నిలిచిన డఫోడిల్స్ పాఠశాల, ఇప్పుడు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందడం ద్వారా మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది. విద్యలో ప్రతిభ, సేవలో నిబద్ధత అనే ద్వంద్వ లక్ష్యాలతో ముందుకు సాగుతున్న డఫోడిల్స్ పాఠశాల నర్సంపేట ప్రాంతానికి గర్వకారణంగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి, రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సంక్షేమం కోసం సిఎస్ఆర్ మద్దతు

### జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్నాయక్




**ప్రజాపక్షం/మహబూబాబాద్:** ఎయిర్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) వారి కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధుల సహకారంతో ఆదివారం మహబూబాబాద్ రైతులకు ఉచితంగా వ్యవసాయ స్ప్రే పంపులను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ (ఎన్సిఎస్టి) సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జాటోతు హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ, రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాలను అందించడం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. అలాగే, వ్యవసాయ సమాజ సంక్షేమం మరియు సాధికారత కోసం సిఎస్ఆర్ మద్దతును అందిస్తున్నందుకు ఎయిర్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాను ఆయన అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచడానికి, రైతులపై భారాన్ని తగ్గించడానికి మరియు గ్రామీణాభివృద్ధికి దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణకు కాబోయే సిఎం కవిత

### తెలంగాణకు విద్య వైద్యం అందాలంటే కవిత సిఎం కావాలి



**ప్రజాపక్షం/కొల్చారం :** చలం అపర్ణ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత నాయకత్వాన్ని బలపరుస్తూ ఆదివారం కొల్చారం మండల కేంద్రంలో టిఆర్ఎస్ జెండా ఎగరవేసి జెండా పండుగ ను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణకు కాబోయే సీఎం కవితక్క అంటూ చలం అపర్ణ తెలుపుతూ జై టిఆర్ఎస్ జై కవితక్క అంటూ నినాదాలు చేశారు. మొదటగా కొల్చారం మండల కేంద్రంలోని రహదారి ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాంచజన్య సూత్రాలను ప్రతి గడలకూ చేరవేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్య వైద్య వ్యవసాయం ఉపాధి తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. తెలంగాణ మరింత అభివృద్ధి జరగాలి అంటే టిఆర్ఎస్ పార్టీ అధినేత్రి కవితక్క తోనే సాధ్యమని తెలంగాణలో చదివే నిరుపేద విద్యార్థులకు ఉపాధి విద్య వైద్యం కవిత తోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఇన్చార్జి చంద్రశేఖర్, మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ గణేష్ కుమార్, మెదక్ టౌన్ ఇంచార్జ్ నందకిషోర్, టిఆర్ఎస్ నాయకులు అశోక్, ఈ రమేష్, లలిత యాదవ్, వెంకటేష్, శశిధర్, స్వర్ణ ప్రశాంత్ చారి, పద్మజ, అంజనేయులు, గీతా, సింధు, కవిత, పార్వతి, రాజేశ్వరి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో రజతోత్సవ వేడుకలకు అంకురార్పణ





**ప్రజాపక్షం/మెదక్ :** పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం స్థాపనకు 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రజతోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు అయ్యప్ప, గణపతి, సుబ్రహ్మణ్య స్వాముల విగ్రహాలకు ప్రత్యేక అలంకరణలు, మహాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవానంద సరస్వతీ స్వామి, మధుసూదనానంద స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించగా, వేద పండితులు రుద్ర పారాయణం, శ్రీసూక్త పారాయణం చేశారు. అనంతరం లక్ష పుష్పార్చన అత్యంత వైభవంగా నిర్వహించగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లక్ష పుష్పార్చన అనంతరం జరిగిన అనుగ్రహ భాషణంలో మాధవానంద సరస్వతీ స్వామి పెద్దలను గౌరవించడం, తల్లిదండ్రులకు సేవ చేయడం భారతీయ సంస్కృతిక మూలమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా రు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన మహమ్మద్ గౌస్ (45) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తెల్లవారుజామున మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి కంఠరెడ్డి తిరుపతిరెడ్డి బిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకుల ద్వారా తెలుసుకొని మృతుని కుటుంబ సభ్యులకు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దొంతరమైన దుర్గయ్య, ఉపాధ్యక్షులు ఎల్లమ్ యాదవ్, ఎండి అబ్దుల్, మంగలి నర్సింలు, సాకలి శ్రీనివాస్, దొంతరమైన శ్రీనివాస్, మంగలి శ్రీనివాస్, ఎల్లం, కొమ్మాట ఎల్లయ్య, దేశెట్టి శ్రీనివాస్, ఎండి హబీబ్, నాంపల్లి, మెట్టు రాజు, అబ్దుల్, శనమాద్, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రక్షణ సమితి జెండా ఆవిష్కరణ



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర రక్షణ సమితి టిఆర్ఎస్ జండా ఘనంగా ఆవిష్కరించారు. మెదక్ జిల్లా ఇంచార్జి చంద్రశేఖర్ నర్సాపూర్ తాలూకా ఇంచార్జి గణేష్, రాష్ట్ర నాయకురాలు చలం గారి అపర్ణ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. ముందుగా మహిళా నాయకురాలు చలం గారి అపర్ణ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు జెండా చేతబట్టి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జండా ఎగరవేసి ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఇంచార్జ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, పార్టీ అధినేత కవితక్క ఆదేశాల మేరకు జెండా పండగ కార్యక్రమం మే 25 నుండి జూన్ 20 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. కవితక్క తెలంగాణ సామాజిక న్యాయం కోసం టిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు పంచ జన్య తీసుకోవడం జరిగిందన్నారు. కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్య కార్పొరేట్ స్థాయిలో ప్రజలకు ఉచిత వైద్యం రైతుల సంక్షేమం సామాజిక న్యాయం, ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు అలాగే మహిళా నాయకురాలు చలం గారి అపర్ణ మాట్లాడుతూ, టిఆర్ఎస్ పార్టీలో మహిళలకు ప్రాముఖ్యత ఉంటుందన్నారు తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కవితక్క సిద్ధంగా ఉందన్నారు కవితక్కను సీఎం చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. వచ్చే రోజుల్లో గ్రామాల్లో టిఆర్ఎస్ జండా ఎగురుతుందన్నారు. నర్సాపూర్ ఇన్చార్జి గణేష్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నర్సాపూర్ గడ్డపై టిఆర్ఎస్ జండా ఎగరడం ఖాయమన్నారు. ప్రతి గడపగడపకు టిఆర్ఎస్ నినాదాన్ని తీసుకువెళ్లి వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. టిఆర్ఎస్ రాష్ట్రమహిళ నాయకురాళ్లు లలిత, అనిత యాదవ్, స్రవంతి, స్వర్ణ మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో కవితక్క సీఎం కావడం ఖాయం అన్నారు. సామాజిక న్యాయం రైతు సంక్షేమం ఉచిత విద్యా వైద్యం అమలు చేయడం కవితక్కకే సాధ్యమన్నారు. అనంతరం అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. జెండా ఎగరవేసిన అనంతరం టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు జెండా వద్ద నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు అనిత యాదవ్, స్రవంతి, రమేష్ ,స్వర్ణ ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## సేవాభావానికి...ప్రతిరూపం ఆర్య వైశ్యులు

### ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయ



**ప్రజాపక్షం/గజ్వేల్:** సేవకు ఆర్యవైశ్యులు ప్రతిరూపంగా నిలుస్తుండగా, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఆర్య వైశ్యులు ఎదగాలని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గుప్త ఆకాంక్షించారు. ఆదివారం గజ్వేల్ పట్టణ శివారులోని కమలం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఐక్యతకు నిదర్శనంగా నిలిచిన సిద్దిపేట ఆర్యవైశ్యులు మహాసభ ఎన్నికల్లో తనకు సంపూర్ణ సహకారం అందించినట్లు గుర్తు చేశారు. పేద ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఉంటుందని, అయితే కార్యవర్గ సమావేశాల్లో ఈ అంశాలకు ప్రాధాన్యత ఇచ్చి నివేదిక సమర్పించాలని కోరారు. రాష్ట్రంలో ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న వివిధ ఇబ్బందులను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి ఇప్పటికే తీసుకురాగా, ఆయన పూర్తి సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ స్థాయిలో ఉన్న ఆర్యవైశ్య ప్రజాప్రతినిధులు, ప్రతిభ చాటిన ఉత్తమ విద్యార్థులను ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఆంజనేయులు గుప్త అధ్యక్షత వహించగా, కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, మహాసభ జిల్లా మాజీ అధ్యక్షులు కాచం నవీన్ గుప్త, రాష్ట్ర, జిల్లా నేతలు గంప శ్రీనివాస్ గుప్త, సముద్రాల హరినాథ్ గుప్త, చంద్రశేఖర్ గుప్త, సత్యనారాయణ గుప్త, సిద్ధి బిక్షపతి గుప్త, మహంకాళి శ్రీనివాస్ గుప్త, అత్తెల్లి శ్రీనివాస్ గుప్త, తోట శ్రీనివాస్ గుప్త, కైలాస ప్రభాకర్ గుప్త, తడక లింగమూర్తి గుప్త, జూలూరి రంగయ్య గుప్త, వెంకటయ్య గుప్త, బుద్ధ సత్యం గుప్త, దొంతుల సత్యనారాయణ గుప్త పాల్గొన్నారు.

## మాలల రోస్టర్ పాయింట్లు సవరించి న్యాయం చేయాలి




**ప్రజాపక్షం/మెదక్ :** ఎస్సీ వర్గీకరణ నేపథ్యంలో మాలలకు కేటాయించిన రోస్టర్ పాయింట్లను సవరించి న్యాయం చేయాలని మాలల కోఆర్డినేషన్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ డా. ఎం ఎఫ్ గోపీనాథ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మెదక్ టీఎన్జీవో భవన్ లో జిల్లా అధ్యక్షుడు జెల్ల సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వర్గీకరణ తర్వాత విద్య, ఉద్యోగ నియామకాలలో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, ఇటీవల విడుదలైన నోటిఫికేషన్లలో మాలలకు ఒక్క ఉద్యోగం కూడా లభించలేదని ఆయన ఆరోపించారు. మాలలకు కేటాయించిన రోస్టర్ పాయింట్లను 22 నుంచి 16 కు సవరించి ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేయాలని డిమాండ్ చేశారు. మాలలకు జరుగుతున్న అన్యాయంపై ప్రజాప్రతినిధులు స్పందించకపోతే ఉద్యమాన్ని ఆధృతం చేస్తామని హెచ్చరించారు. సదస్సులో మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, మాలల కొఆర్డినేషన్ ఫోరం రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు శకుంతల, డాక్టర్ తిరుపతయ్య, వెంకయ్య, ప్రొఫెసర్ వెంకట దాసు, హైకోర్టు న్యాయవాది పద్మారావు, బాల చందర్, వివిధ సంఘాల నాయకులు శంకర్, కల్లూరి సంజీవ్, మైసయ్య, పెంటయ్య, దుబాసి సంజీవ్, సామల అశోక్ , మాసాయిపేట మల్లేశం పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ

### ఆర్థిక సహాయం అందజేసిన మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండలంలోని రాంనగర్ గ్రామ పంచాయతా పరిధిలోని ఎల్బీనగర్ గ్రామానికి చెందిన కోటే వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు మంత్రి సీతక్క ఆదేశాలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు ఆదివారం మృతుడి నివాసానికి చేరేకున్న గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ వెంకటేశ్వర్లు భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా రూ.5000 నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు కుటుంబం ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామి ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్మికశాఖ అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కార్యదర్శి సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూడి సత్తిరెడ్డి రాంనగర్ సర్పంచ్ ఆలోత్ స్రవంతి కిషన్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## 55 రోజుల పాటు అమర్‌నాథ్ యాత్రికులకు అన్నదానం



**ప్రజాపక్షం/సిద్దిపేట:** ప్రపంచ ప్రఖ్యాత అమర్‌నాథ్ తీర్థయాత్ర సందర్భంగా ఈ ఏడాది 55 రోజుల పాటు భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు అమర్‌నాథ్ అన్నదాన సేవా సమితి అధ్యక్షుడు శివ్వా శ్రీనివాస్ తెలిపారు. ప్రసన్నాజనేయ చారి టెబుల్ ట్రస్ట్ భవనంలో అమర్‌నాథ్ అన్నదాన సేవతి సమితి చైర్మన్ చీకోటి మధుసూదన్, ప్రధాన కార్యదర్శి మాంకాల నవీన్, లింగమూర్తితో కలిసి సిద్దిపేటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జూన్ 3నుండి ఆగస్టు 28 వరకు బాల్థాల్, పంచతరణి, అమర్‌నాథ్ గుహ సమీపంలో దక్షిణాది రుచులతో అన్నదాన సేవలు అందించనున్నట్లు తెలిపారు. గత 14 ఏళ్లుగా దాతల సహకారంతో ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 15న అమర్‌నాథ్ యాత్ర సరుకులతో వెళ్లే లారీని సిద్దిపేట శరభేశ్వర ఆలయం వద్ద మెదక్ ఎంపి రఘునందన్‌రావు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకకర్‌రెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్,ప్రజాప్రతినిధులు జెండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు. సమావేశంలో ప్రతినిధులు గౌరిశెట్టి శరభయ్య, అయితా రత్నాకర్, గంప శ్రీనివాస్, జిల్లా శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## సేవాలాల్ గుడికి రూ. 50వేల విరాళం అందజేత

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం లింగోజిగూడ తండాలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీగిరిజన సేవాలాల్ మహరాజ్ ఆలయ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ బాసంపల్లి అమృతఅశోక్ గౌడ్ రూ. 50వేల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తండా ప్రజలు సర్పంచ్ బాసంపల్లి అమృతఅశోక్‌గౌడ్ దంపతులను శాలువాతో సొన్మనించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గన్య, మాజీ సర్పంచ్ రవినాయక్, అరవింద్‌గౌడ్, రమేష్, రాజు, రమేష్, నరేందర్ ఉన్నారు.

## రాజన్న ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం

**ప్రజా పక్షం/వేములవాడ:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాల కోసం కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం భోగంపాడు గ్రామానికి చెందిన భక్తులు కల్లం రాధిక,రాజారెడ్డి దంపతులు ఒక లక్ష ఒక వంద పదహారు రూపాయల విరాళాన్ని అందజేశారు. దాతలు సమర్పించిన విరాళాన్ని ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ స్వీకరించారు. అనంతరం దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు స్వామివారి ఆశీర్వచనాలు అందజేసి, శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని సమర్పించారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు భక్తులు అందించే విరాళాలు ఎంతో దోహదపడుతున్నాయని ఆలయ అధికారులు తెలిపారు.

## దంపతుల ఆదర్శవంతమైన రక్తదానం



**ప్రజాపక్షం /మెట్‌పల్లి :**మెట్‌పల్లి పట్టణానికి చెందిన హమ్ తేరా సభ్యులు మంత్రి కిరణ్ కుమార్ – సంధ్య రాణి దంపతులు ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదర్శవంతమైన రక్తదానం చేశారు.యువతలో రక్తదానంపై ఉన్న అపోహలు తొలగించి, ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రక్తదానం చేయాలని, "ఇంటికొక రక్తదాత" ఉండేలా సమాజం ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా దంపతులు స్వచ్ఛందంగా బ్లడ్ బ్యాంక్‌కు వెళ్లి రక్తదానం చేశారు.రక్తదానం చేసిన మంత్రి కిరణ్ కుమార్ – సంధ్య రాణి దంపతులను రాధ్య బ్లడ్ బ్యాంక్ డాక్టర్ రజనీకార్ రెడ్డి,టీంస్మఫ్ నిర్వాహకులు అఖిల్,రక్తదాతల అనుసంధాన కర్తలు ఉదయ్ కుమార్, శేఖర్, చైతన్య,అనిల్,అభినందించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/రాయికల్ :** రాయికల్ పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో జెడ్‌పిహెచ్ఎస్ (బాలుర) పాఠశాలలో 2002–03 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. పాఠశాలలో గడిపిన మధుర క్షణాలు,విద్యాభ్యాసానికి సంబంధించిన అనుభవాలను పరస్పరం పంచుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు,విద్యార్థులతో తమ అనుభవాలను పంచుకుంటూ జీవితంలో ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగగా ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటిన ప్రజాప్రతినిధులు

### మానసిక వికలాంగులైన అన్నదమ్ముల పింఛన్ కోసం హైదరాబాద్‌కు వెళ్లి లైవ్ అథెంటికేషన్ పూర్తి

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** ప్రజా సమస్యల పరిష్కారంలో మానవతా దృక్పథంతో స్పందిస్తూ మెట్‌పల్లి ప్రజాప్రతినిధులు మరోసారి తమ సేవా తత్వాన్ని చాటుకున్నారు.మెట్‌పల్లి పట్టణానికి చెందిన మానసిక వికలాంగులైన సంతు, సాయి అనే ఇద్దరు అన్నదమ్ములు ప్రస్తుతం హైదరాబాద్ లోని ఇంటిగ్రేటెడ్ వెల్ఫేర్ సొసైటీ హాస్టల్‌లో నివాసం ఉంటున్నారు.వీరి పింఛన్ కొనసాగింపునకు అవసరమైన లైవ్ అథెంటికేషన్ (వేలిముద్రల ధృవీకరణ) ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉండగా,కుటుంబ సభ్యులు ఈ విషయాన్ని మెట్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ దృష్టికి తీసుకువెళ్లారు.దీనిపై వెంటనే స్పందించిన తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. వారి ఆదేశాల మేరకు మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మున్సిపల్ అధికారి రాకేష్‌తో కలిసి స్వయంగా హైదరాబాద్‌కు వెళ్లి హాస్టల్‌లో ఉన్న సంతు, సాయిలకు లైవ్ అథెంటికేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయించారు.దీంతో పింఛన్ నిలిచిపోయే పరిస్థితి నుంచి ఆ ఇద్దరు వికలాంగ సోదరులు బయటపడ్డారు. సమస్యను అధికారిక ప్రక్రియగా కాకుండా మానవతా కోణంలో చూసి స్పందించిన ప్రజాప్రతినిధుల తీరుపై కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సహకరించిన తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగ్ రావు, మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ అధికారి రాకేష్‌లకు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి స్పందించే ప్రజాప్రతినిధులు ఉంటేనే సంక్షేమ పథకాల ఫలాలు నిజమైన లబ్ధిదారులకు చేరతాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## రాజ్యాంగాన్ని గౌరవిద్దాం... అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో సామాజిక సేవా కార్యకర్తలు గంగాధర మధుసూదన్, శాతల్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ ఒరగంటి తిరుపతి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ తిరుపతి మాట్లాడుతూ దేశంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ జీవితాంతం పోరాడాలని తెలిపారు .భారత రాజ్యాంగం అంటే కేవలం ఓటు హక్కు మాత్రమే కాదు బావ స్వేచ్ఛ ప్రకటన సమాజంలో నీకు ప్రశ్నించే హక్కు లన్ని కల్పించింది రాజ్యాంగమే కాబట్టి రాజ్యాంగాన్ని గౌరవిద్దాం అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం రాబోయే తరాలకు నవ సమాజపు దేవుడిగా చిత్రీకరిద్దాం అన్ని అన్నారు.సమానత్వం స్వేచ్ఛ సామాజిక న్యాయం వంటి విలువలను దేశ ప్రజలకు అందించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు .అంబేద్కర్ భావజాలాన్ని ప్రజల్లో చాటి చెప్పేందుకు ప్రతి ఆదివారం అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం నింపుతున్న నిర్వాహకులను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సంగేమ్ కళ్యాణ్, జేరిపోతుల నరేష్, ఎనగందుల తిరుపతి, ఎలగందుల రమేష్, చందు పోశయ్య,బక్కయ్య, అంబేద్కర్ వాదులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన ఇంద్రసేన యూత్ సభ్యుడు



**ప్రజాపక్షం /మెట్‌పల్లి :**మెట్‌పల్లి పట్టణంలోని శ్రీ శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న చంద్రకళ (వెల్లుల్ల గ్రామం)కు అత్యవసరంగా 'ఏ పాజిటివ్' రక్తం అవసరం ఏర్పడింది.ఈ విషయాన్ని రక్తదాతల అనుసంధానకర్తలు ఉదయ్ కుమార్, వెంకట్ రెడ్డి, రంజిత్‌లకు కుటుంబ సభ్యులు తెలియజేశారు.సమాచారం అందుకున్న మున్సిపల్ కార్యాలయ ఉద్యోగి, ఇంద్రసేన యూత్ సభ్యుడు బురం భానుచందర్ వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేశారు. ఆయన అందించిన రక్తంతో రోగికి తక్షణ చికిత్స అందడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదానం చేసే అవకాశం లభించడం ఆనందంగా ఉందని భానుచందర్ తెలిపారు.ఇప్పటివరకు 21 సార్లు రక్తదానం చేసిన ఆయన భవిష్యత్తులో 50 సార్లు రక్తదానం చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు.అత్యవసర సమయంలో స్పందించిన భానుచందర్‌ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, డాక్టర్ రవి, మున్సిపల్ సిబ్బంది, ఇంద్రసేన యూత్ సభ్యులు,పేషెంట్ బంధువులు అభినందించారు.

# ఘనంగా రోడ్డు మైసమ్మ మొక్కులు



**ప్రజాపక్షం /పెగడపల్లి :** మండలంలోని వెంగలాయిపేట, బతికేపల్లి ప్రధాన చౌరస్తాల వద్ద వెలిసిన రోడ్డు మైసమ్మ దేవతకు ట్రాక్టర్ యూనియన్, గాయత్రి ఆటో యూనియన్ సభ్యులు సంప్రదాయబద్ధంగా, ఘనంగా మొక్కులు చెల్లించారు. ఏటా వర్షాలు ప్రారంభమై, వ్యవసాయ పనులు మొదలయ్యే ముందు రోడ్డు మైసమ్మకు పూజలు చేయడం ఇక్కడి ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా ఆటో, ట్రాక్టర్ యూనియన్ల సభ్యులు అమ్మవారికి నైవేద్య ప్రసాదాలు సమర్పించి, యాట పిల్లలతో మొక్కులు తీర్చుకున్నారు. అలాగే ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి, రైతాంగం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో వెంగలాయిపేట సర్పంచ్ మోకినపల్లి గోపాల్, ఉప సర్పంచ్ కుంచె రాజేందర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి తిరుపతి,గాయత్రి ఆటో యూనియన్ అధ్యక్షుడు కడారి అంజయ్య వారితో పాటు యూనియన్ సభ్యులు షేక్ షకీల్, మంద రమేష్, తొంటి గంగన్న, బేక్కం అంజి, మల్యాల రవి, మడిగేల సత్తయ్య, స్వర్గం సత్తయ్య, తడగొండ తిరుపతి,గంగస్వామి,మద్దెల అనిల్,గజ్జి హరీష్, పోరండ్ల శ్రీనివాస్,సాగర్, కడారి మహేష్,చిన్న,శ్రీధర్, సురేష్, అజయ్,రమేష్ స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు మృతి

### ప్రజాప్రతినిధుల, నాయకుల సంతాపం



**ప్రజాపక్షం/రాయికల్ :** రాయికల్ పట్టణానికి చెందిన ఎనుగందుల లింగం గౌడ్ ప్రజా ఉద్యమాలలో సుపరిచితులు ఆయన ఆదివారం ఉదయం గుండెపోటుతో మరణించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ఆనాటి ఉద్యమ నాయకుడు కెసిఆర్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కమిటీలో కీలకంగా బాధ్యతలు నిర్వహించిస్వరాష్ట్ర కాంక్షను ఆనాటి ప్రభుత్వాలకు వినిపించడంలో ఆయన కృషి చేశారు. ఎల్ఐసి ఏజెంట్ గా మందికి జీవన భద్రత కల్పించిన ఆయన సేవలు చిరస్మరణీయం తెలంగాణ రాష్ట్రం వచ్చాక రాయికల్ పట్టణానికి వారి సతీమణి మార్కెట్ కమిటీ చైర్మన్ గా కూడా పనిచేశారు. ఆయన సేవలను స్మరించకుంటూ ప్రజా నాయకులు తెలంగాణ ఉద్యమకారులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్, మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## స్వగ్రామం చేరిన వలస జీవి మృతదేహం

**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన జంగోని రవీందర్ (48) మస్కట్‌లో గత పది రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన తెలిసిందే. జీవనోపాధి కోసం గల్ఫ్ వెళ్లిన ఆయన బల్దియా విభాగంలో డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఆదివారం రవి మృతదేహం స్వగ్రామానికి చేరుకోగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, సంఘ సభ్యుల సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించారు.మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గీతా పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు కోరారు. రవీందర్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఆదర్శ పట్టణంగా ధర్మపురి

### మున్సిపల్ చైర్ పర్సన్ నాగలక్ష్మీ

**ప్రజాపక్షం/ధర్మపురి :** ధర్మపురి పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి పరిచి ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే ధ్యేయమని మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి తెలిపారు.ధర్మపురి బల్దియా పరిధిలోని 4వ వార్డులో ఆదివారం నూతన డ్రైనేజీ పనులకు ఆమె శంకుస్థాపన జరిపారు.ఈ సందర్భంగా నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని అన్నారు.మురుగుకాల్వల నిర్మాణం ద్వారా పారిశుద్ధ్య సమస్యలు తగ్గి ప్రజలకు మరింత సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. బల్దియా పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రాధాన్యతా క్రమంలో అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులను వేగంగా పూర్తిచేస్తామని దీనికోసం ప్రజలు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో జగిత్యాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎస్.దినేష్,కౌన్సిలర్లు సంగి ఆనంద్,చీపిరిశెట్టి రాజేష్,కొమురెల్లి పవన్ కుమార్,సంగనబట్ల సంతోషి,చుక్క సంధ్య భీంరాజ్,వొజ్జల లక్ష్మణ్,కో ఆప్షన్ సభ్యులు ఎస్ కె షౌకత్,గరిగె అరుణ,మున్సిపల్ అధికారులు,సిబ్బంది,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## రక్తదానం – ప్రాణదానం

### ప్రాణాలను కాపాడండికోట కిరణ్ కుమార్

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని స్నేహలయ ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రతినిధి కిరణ్ కుమార్ కోట పిలుపునిచ్చారు.18 నుంచి 60 సంవత్సరాల వయస్సు గల ఆరోగ్యవంతులు రక్తదానం చేయడానికి అర్హులని ఆయన తెలిపారు. రక్తదానం చేసేవారు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని పేర్కొన్నారు.తాను ఇప్పటివరకు 30 సార్లకు పైగా రక్తదానం చేశానని, గత 30 సంవత్సరాలుగా స్నేహలయ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనేక మంది రక్తదాతలను తయారు చేస్తున్నామని తెలిపారు. రక్తం అవసరమైన సందర్భాల్లో ముందుగా పేషెంట్ బంధువులను రక్తదానం చేయడానికి ప్రోత్సహించి, వారు అందుబాటులో లేని పరిస్థితుల్లో మాత్రమే స్వచ్ఛంద వాలంటీర్లు ముందుకు రావాలని ఆయన సూచించారు.